తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
సోమవారం
02 ఫిబ్రవరి 2026
పేజీలు : 8
Follow :

# భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు



మాజీ సీఎం కేసీఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన మేరకు ఆదివారం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. నల్లగొండ, యాదాద్రి, సూర్యాపేట జిల్లాలలో మాజీ ఎమ్మెల్యేలు,మాజీ ఎంపీ, ఎమ్మెల్సీల నేతృత్వంలో ఆందోళన కార్యక్రమాలు

భూదాన్ పోచంపల్లిలో కేసీఆర్ పై సిట్ విచారణకు నిరసనగా సీఎం దిష్టిబొమ్మ దగ్ధం





కారేపల్లిలో బీఆర్ఎస్ రాస్తారోకో



## ముగిసిన ఎన్‌సీసీ- ఏ సర్టిఫికెట్ ఎగ్జామ్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో 31వ బెటాలియన్ సుబేదార్ మేజర్ ఎం.మాధవరావు ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ఎన్?సీసీ – ఏ సర్టిఫికెట్? పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని ఆ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వి.వెంకటేశులు తెలిపారు. ఆదివారం పరీక్ష కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు.ఎన్ సీసీ ఏ సర్టిఫికెట్ సాధించిన విద్యార్థులకు ఉన్నత విద్యలో వెయిటేజ్ ఉంటుందని అన్నారు.ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ రిక్రూట్మెంట్ పరీక్షలో బోనస్ మార్కులు ఉంటాయని తెలిపారు.మొత్తం 188 విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు.ఎన్?సీసీ సర్టిఫికెట్ తో విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందుతుం దని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆఫీసర్లు నాయక్ సుబేదార్ చంద్రవీర్, గుండగాని రాజయ్య, బి.సత్యనారాయణ, శంకర్, ఎన్‌సీసీ క్యాడెట్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు గుంపెళ్ళగూడెం జవాన్‌కు అవార్డు



**కారేపల్లి, ఫిబ్రవరి 01(జనంసాక్షి) :**

దేశ సరిహద్దులో ప్రజల భద్రతకు ప్రాణాలు పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న సశస్త్ర సీమాబల్(ఎస్ఎస్బీ) జవాన్ గా పని చేస్తున్న కారేపల్లి మండలం గుంపెళ్ళగూడెంకు చెందిన దారావత్ వీరు అవార్డు అందుకున్నారు. వీధి స్థాయిలో ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో ఆయన అందించిన నిష్ఠావంతమైన సేవలకు గుర్తింపుగా ప్రశంస పత్రం మరియు ప్రత్యేక పురస్కారంను ఆర్మీ అధికారులు అందజేశారు. ఈసందర్భంగా గుంపెళ్లగూడెంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఎస్ఎస్బీ జవాన్ దారావత్ వీరు సేవలను సర్పంచ్ గుగులోత్ కృష్ణవేణి వీరునాయక్ కొనియాడారు. దేశరక్షణలో గుంపెళ్ళగూడెంకుచెందిన యువకులు ఎందరో భాగస్వాములుగా ఉన్నారని వారిత్యాగాలు వెలకట్టలేనివని, వారు గ్రామానికి గర్వకారణమన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ ఉద్యోగ సంఘ ప్రతినిధులు గుగులోత్ శంకర్, బానోత్ వీరన్న, బానోత్ రమేష్ (ఆర్మీ) గ్రామ పెద్దలు గుగులోత్ వీర బాబు, లకావత్ రాము తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కండి - సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మి

### ఉసిరికాయలపల్లిలో రక్తదానం శిబిరం



**కారేపల్లి, ఫిబ్రవరి 01(జనంసాక్షి) :**

ఆపదలో ఉన్న వారికి రక్తం ఇవ్వటం ద్వారా ప్రాణాలు కాపాడిన వారు అవుతారని కారేపల్లి మండల ఉసిరికాయలపల్లి సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మిరాజు అన్నారు. ఆదివారం ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ అవరణంలో తలసేమియావ్యాధి గ్రస్తులకు సర్పంచ్ వరలక్ష్మిరాజు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈశిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ మాట్లాడుతూ తలసేమియా వ్యాధి గ్రస్తులకు నిత్యం రక్తం ఎక్కించటం అవసరమన్నారు. వారికి ఆరోగ్యవంతులైన వారు రక్తం దానం చేయటం ద్వారా వ్యాధిగ్రస్తుల జీవితాన్ని పెంచి ప్రాణదాతలు అవుతారన్నారు. ఉసిరికాయలపల్లి పంచాయతీలో అభివృద్ధితో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ ప్రజల అభిష్టాం మేరకు ప్రజారంజక పాలన అందిస్తామన్నారు.

## మారేపల్లి లో వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### శతఘటబిషేకం, నేడు తిరు కళ్యాణం... మంగళవారం రథోత్సవం



**హాలియా, ఫిబ్రవరి 1 జనంసాక్షి :**

అనుముల మండలం మారేపల్లి గ్రామంలోని శ్రీ పద్మావతి అలివేలుమంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించడానికి ఘనంగా ఏర్పాటు చేశారు. ఉత్సవాలలో భాగంగా ఆదివారం హోమం, బలిహరణం ,శతఘటభిషేకం ఆలయ అర్చకులు శేషాచార్యులు ఆధ్వర్యంలో వారి బృందం సంప్రదాయ బద్దంగా ఘనంగా నిర్వహించారు. సోమవారం తెల్లవారుజామున స్వామి వారి తిరు కళ్యాణం, తలంబ్రాలు, గజవాహన సేవ, గరుడసేవ, అదేవిధంగా మంగళవారం తెల్లవారుజామున హనుమంత సేవ, హోమం, బలిహరణం, ఆరగింపు, రథోత్సవం, నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. 5వ తేదీన నవకలాభిషేకం ,చక్రతీర్థం, ఏకాంతసేవ, పవళింపు సేవ నిర్వహించనున్నట్లు ఈవో నాగిరెడ్డి తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ప్రతిరోజు సమయ అనుకూలంగా నిర్వహించనున్నారు. ఉత్సవాలను తిలకించడానికి భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. అదేవిధంగా తిరు కళ్యాణంలో తిరుమల శ్రీనివాసచార్యులు, రంగా లక్ష్మి, కందాల శ్రీనాథచార్యులు, హరిప్రియ, అదే విధంగా రథోత్సవం రోజు మాజీ సర్పంచ్ గుండెబోయిన వెంకన్న యాదవ్ కవిత దంపతులు అన్నప్రసాదాన్ని భక్తులకు వితరణగా అందజేయనున్నారు. వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ సంవత్సరం దేవాలయ అభివృద్ధికి మారేపల్లి వంశీ, గౌతమ్ దంపతులు 46 తులాల వెండి, కోట్ల వసంత, తిరుమల వెంకటాచార్యులు, కుర్ర సత్యనారాయణ, మంచి కంటి భాస్కర్, రాజయ్య, కోట్ల సూర్య ప్రకాష్, అన్న బీమోజు మధు తదితరులు వివిధ రూపాల్లో స్వామివారి కల్యాణానికి దేవస్థానం అభివృద్ధికి సహకరించినట్లు దేవాదాయ శాఖ వారు తెలిపారు.

# మోడీ ప్రభుత్వం బడ్జెట్ ప్రజల సంక్షేమం కోసం కాదు కార్పొరేట్ల శ్రేయస్సు కోసం

**చప్పట్ల కోసం కేటాయింపులు, ప్రజలను ముంచటానికి కోతలు కాగితాలపై పులులు, ఖర్చులో పిల్లులు మోదీ బడ్జెట్ అంటేనే మోసాల పత్రం : తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా**

**భువనగిరి, ఫిబ్రవరి 1(జనంసాక్షి)**
మాటలు కాదు చేతలు చూడాలి అంటారు కానీ మోదీ ప్రభుత్వం మాటలతో మభ్యపెట్టి, చేతలతో ప్రజలను ముంచుతోందిని విమర్శించారు. ఈ బడ్జెట్ మొత్తం ప్రజల కోసం కాదని, ఉత్పత్తి వర్గాల కోసం కాదని, కార్మికులు కర్షకులు గ్రామీణ పేదల కోసం అసలు కాదని ఇది కార్పొరేట్ల కోసం రూపొందించిన లెక్కల మాయాజాలం మాత్రమేనని అన్నారు. ప్రధానంగా గ్రామీణ అభివృద్ధి , విద్య , వైద్యం, వ్యవసాయం, సామాజిక సంక్షేమం వంటి రంగాలకు కోతలు పెట్టారని విమర్శించారు. ప్రధాన రంగాల్లో కోతలు ఇలా ఉన్నాయని విద్య ?1,28,650 ? ?1,21,949 కోట్లు, వైద్యం: ?98,311 ? ?94,651 కోట్లు, వ్యవసాయం ఉ అనుబంధ రంగాలు: ?1,58,838 ? ?1,21,949 కోట్లు , గ్రామీణ అభివృద్ధి: ?2,65,817 ? ?2,12, 750 కోట్లు, సోషల్ వెల్ఫేర్: ?60,052 ? ?50,000 కోట్లు, అర్బన్ డెవలప్మెంట్: ?96,777 ? ?57,000 కోట్లు , హౌసింగ్: ?52, 000 ? ?34,000 కోట్లు , జల జీవన్ మిషన్ (గ్రామీణ మంచినీరు): ?67,000 ? ?17,000 కోట్లు ఇవే కాదు?అంగన్వాడీ: ?4,000 కోట్లు కోత, ఎస్సీ పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్: ?1,000 కోట్లు కోత, ఎస్టీ సంక్షేమం: ?2,500 కోట్లు కోత విధించిందని అన్నారు. ఉపాధి హామీ పథకానికి కేటాయించిన నిధులు కొత్త పనుల కోసం కాదని, పాత బకాయిలు తీర్చడానికే సరిపోతాయని తెలిపారు. 125 పనిదినాలు ఇస్తామంటూ రూ. 95,000 కోట్లు కేటాయించామని గొప్పలు చెప్పడం నిజానికి ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. నిజంగా 125 రోజులు పని ఇవ్వాలంటేకనీసం రూ. 3 లక్షల కోట్లు కావాలని అది ఇవ్వకుండా “గరీబీ హటావో” అని మాట్లాడడం పచ్చి అబద్ధమని విమర్శించారు. మోడీ ప్రభుత్వం



బడ్జెట్ ప్రజల సంక్షేమం కోసం కాదని కార్పొరేట్ల శ్రేయస్సుని అన్నారు. ఈ బడ్జెట్తోసంక్షేమం పోయి కార్పొరేట్ శ్రేయస్సు వచ్చిందని, లౌకికతత్వం పక్కన పెట్టి హిందుత్వం వైపు మళ్లింది ఇది ప్రజలకు నష్ట మని ధనవంతులకు మాత్రమే మాలాభ మని తెలిపారు ఈ బడ్జెట్ కు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలి అన్నారు.

# బిసివై పార్టీ తెలంగాణ పీఏసీ సభ్యుడిగా శ్రీనివాస యాదవ్ నియామకం

**భువనగిరి, ఫిబ్రవరి 01 (జనంసాక్షి)**



భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర కమిటీలో యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ కు చెందిన సీనియర్ సామాజిక నాయకుడు, ప్రముఖ విద్యావేత్త చిలకల శ్రీనివాస యాదవ్ను తెలంగాణ రాష్ట్ర పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సభ్యుడిగా నియమిస్తూ ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీ, బహుజన, బలహీన వర్గాల హక్కుల కోసం చేస్తున్న పోరాటాలను, పార్టీ సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంలో చూపుతున్న చొరవను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. విద్యా రంగంలో విశేష సేవలు అందించిన ఆయన, ఎందరో విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయడమే కాకుండా, ప్రజల సమస్యలపై నిరంతరం గళం ఎత్తుతున్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన బోడె రామచంద్ర యాదవ్కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో బిసివై పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యమని తెలిపారు. యువత, రైతులు, కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు, బలహీన వర్గాల హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటం చేస్తానని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పార్టీని ఒక శక్తివంతమైన వేదికగా తీర్చిదిద్దుతామన్నారు.



**కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన మీడియా సమావేశంకు**

# సిపిఐ పార్టీకి ఎలాంటి సంబంధం లేదు

**సిపిఐ జినీల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి**

**భువనగిరి, ఫిబ్రవరి 1(జనంసాక్షి)**
భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈరోజు నిర్వహించిన ప్రెస్ మీట్ కు సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీకి ఎలాంటి సంబంధం లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి స్పష్టం చేశారు. భువనగిరి లోని సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన అత్యవసర కార్యవర్గ సమావేశంలో యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్తో పొత్తు పెట్టుకోవడానికి నాతోపాటు జిల్లా కార్యవర్గ సభ్యులు స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి తో పలుదాఫల చర్చలు జరిపినప్పటికీ భువనగిరిలో 35 కౌన్సిల్ సీట్లో ఒక్క వార్డు కూడా కేటాయించకుండా కేవలం ఒక కోఆప్షన్ తోనే సరిపెట్టుకోమని అనడం వల్ల ఆ పార్టీతో పొత్తు కుదరలేదు అందువల్ల మేము సిపిఐ పార్టీ భువనగిరి లో కాంగ్రెస్ పార్టీకి సపోర్ట్ చేయడం లేదు.భువనగిరి శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి నిర్వహించిన ప్రెస్ మీట్ కు మా పార్టీకి సంబంధం లేదు దాన్ని మేము ఖండిస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు బోలగాని సత్యనారాయణ, చెడ చంద్రయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ ఇమ్రాన్, కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, చెక్క వెంకటేష్, ఉప్పల ముత్యాలు, చిగుర్ల లింగం, పెరబోయిన మహేందర్, పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, సిపిఐ పట్టణ కార్యదర్శి చింతల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ అభ్యర్థుల జాబితా విడుదల

**సూర్యాపేట (జనంసాక్షి):**
సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేసే అభ్యర్థుల జాబితాను ఆదివారం ప్రకటించారు.జిల్లా కేంద్రంలోని త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ జుట్టుకొండ సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన బీజేపీ పట్టణ సమావేశానికి ముఖ్యఅతిథులుగా మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు, జిల్లా ఇన్చార్జి తుటిపల్లి రవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్ హాజరై అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా బీజేపీ నుంచి పోటీ చేసే అభ్యర్థుల జాబితాను ప్రకటించారు.అనంతరం వారు మాట్లాడుతూ సూర్యాపేట మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు.అభ్యర్థులెవరూ అలసత్వం వహించకుండా ఇంటింటి ప్రచారం నిర్వహించాలని సూచించారు.బీజేపీ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మున్సిపాలిటీలో అన్ని వార్డులో పోటీ చేస్తుందని అన్నారు.బీజేపీకి ప్రజల మద్దతు పెరిగిందని అన్నారు.ప్రజలు బిజెపికి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని , నాయకులు కలిసిమెలిసి విజయం కోసం పని చేయాలని తెలిపారు.ప్రతి వార్డులో బీజేపీ కార్యాలయం ప్రారంభించాలని, పార్టీ జెండాలతో, ప్లెక్సిలను కలిగిన ఆటోలను ఏర్పాటు చేసుకొని ప్రచారం చేసుకోవాలని చెప్పారు.ప్రతి వార్డులో ప్రతి ఇంటికి వెళ్లే విధంగా గడపగడపకు బీజేపీ అనే నినాదంతో ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.దేశంలో పీఎం నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, మున్సిపాలిటీలకు నేరుగా నిధులను ఇస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లమల్ల నరసింహ, మున్సిపల్ ఎన్నికల కో కన్వీనర్ రంగరాజు రుక్మారావు, తుక్కాని మన్మధ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ అనేది చారిత్రాత్మక పథకం

**తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ భువనగిరి మండల శాఖ ప్రధాన కార్యదర్శి పంతంగి రవీందర్ కుటుంబ సభ్యులకు కుటుంబ సంక్షేమ నిధి చెక్ పంపిణి జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య**

**భువనగిరి, ఫిబ్రవరి 1(జనంసాక్షి)**
గత సంవత్సరం డిసెంబర్, 20రోజున మరణించిన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ భువనగిరి మండల శాఖ ప్రధాన కార్యదర్శి పంతంగి రవీందర్ కుటుంబ సభ్యులకు కుటుంబ సంక్షేమ నిది చెక్ పంపిణి కార్యక్రమం భువనగిరిలోని పెన్షనర్ భవన్ లో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య అధ్యక్షతన జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలం వెంకట్ , రాష్ట్ర ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ చైర్మన్ రాజశేఖర్ రెడ్డి , రాష్ట్ర కార్యదర్శులు సింహాచలం , పెరుమాళ్ళ వెంకటేశం , రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ యాకయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంతంగి రవీందర్ మరణించడం ఉద్యమానికి, ప్రభుత్వ విద్యారంగానికి తీరని లోటని అన్నారు. ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ అనేది చారిత్రాత్మక పథకమని ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ పథకం అనేది అకాల మరణం పొందిన ఉపాధ్యాయులకు కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా రవీందర్ సతీమణి అమృత దేవి గారికి, కుమారుడు సంజయ్ కు రూపాయలు 6,00,000 చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు , ఉపాధ్యక్షులు వెంకటాచారి , కోశాధికారి బొమ్మకంటి ముత్యాలు , రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్ లక్ష్మి, జిల్లా కార్యదర్శులు దొడ్డి స్వామి , సుధర్మా రెడ్డి, జీ వి రమణారావు, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ కంచి రవికుమార్ , జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జూకంటి కరుణాకర్ , సోషల్ మీడియా కన్వీనర్ అనిల్ కుమార్ వివిధ మండలాల బాధ్యులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణం

**హాజరైన వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్**

**కారేపల్లి, ఫిబ్రవరి 01(జనంసాక్షి) :** కారేపల్లి మండలం భీక్యాతండాలోని శ్రీ లక్ష్మితిరుపతమ్మతల్లి ఆలయంలో ఆదివారం కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. లక్ష్మితిరుపతమ్మతల్లి, గోపయ్య స్వాములకు కళ్యాణం జరిపించారు. అనంతరం తిరుపతమ్మ మాలధారులకు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారి కళ్యాణోత్సవానికి వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ హాజరైనారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ధర్మకర్త అజ్మీర కృష్ణ మాజీ ఎమ్మెల్యేను సన్మానించారు. ఈకార్యక్రమంలో అప్పాయిగూడెం, గుంపెళ్లగూడెం సర్పంచ్లు దండు ప్రవీణ్, గుగులోత్ కృష్ణవేనివీరునాయక్,



ఉపసర్పంచ్లు లాలు, గ్రామపెద్దలు అజ్మీర వీరన్న, వాంకుడోత్ విజయ్, జర్పల ప్రసాద్, గుగులోత్ హారు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు సిట్ నోటీసులపై భగ్గుమన్న బీఆర్ఎస్

- ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన బిఆర్ఎస్

**మణుగూరు, ఫిబ్రవరి 01 (జనంసాక్షి):** ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ముఖ్య మంత్రి కే చంద్ర శేఖర్ రావుకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నోటీసులు జారీ చేసిన ఘటనపై. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిరసనకు దిగారు.ఆదివారం మణు గూరు మండలం లోని అంబేద్కర్ సెంటర్లో సీఎం కెసిఆర్ కు ఇచ్చిన సిట్ నోటీసులను వ్యతిరేకిస్తూ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రభుత్వం రాజకీయ కక్షతోనే కేసీఆర్‌పై విచారణ పేరుతో వేధింపులకు గురి చేస్తుం దని ఆయన ఆరోపించారు. కార్పొరేషన్ ఎన్నికల్లో ఎక్కడ ఓడిపోతామో అని భయంతో తప్పుడు కేసులు పెట్టాలని చూస్తున్నారు.. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుని అక్రమ చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడిపై



ఇలాంటి చర్యలు తగవు. ఇది పూర్తిగా రాజకీయ ప్రతీకారమే” అని రేగా కాంతారావు అన్నారు. ప్రజల మద్దతుతోనే కేసీఆర్ తిరిగి బలంగా రాజకీయ రంగంలోకి వస్తారని ధీమా వ్యక్తం చేశారు. మీరు ఎన్ని కుట్రలు చేసినా అంతకు మించి విజయం సాధిస్తామని అన్నారు. ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వర కు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ నుంచి సురక్ష బస్టాండ్ వరకు బైక్ పై ర్యాలీ నిర్వహించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు భారీగా మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ టీసీ పోశం నరసింహా రావు, కుర్రి నాగేశ్వర రావు, వట్టం రాంబాబు, నూకారపు రమేష్, అప్పారావు, కుంట లక్ష్మణ్, కార్యకర్తలు మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మద్దతు తెలిపారు.

## గుర్రంపోడులో బీఆర్ఎస్ గర్జన
# రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

కేసీఆర్‌పై కక్షసాధింపు చర్యలు మానుకోవాలి: బీఆర్ఎస్ నేత నాగులవంచ తిరుపతిరావు డిమాండ్



**గుర్రంపోడు, ఫిబ్రవరి 01, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై ప్రభుత్వం అనుసరిస్తున్న రాజకీయ కక్షసాధింపు చర్యలను నిరసిస్తూ ఆదివారం గుర్రంపోడు మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు ఉవ్వెత్తున నిరసన చేపట్టారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, మండల పార్టీ అధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు ఆధ్వర్యంలో నల్లగొండ – దేవరకొండ ప్రధాన రహదారిపై భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారిపై బైఠాయించిన నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. రాస్తారోకోతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని నిరసనకారులకు సర్దిచెప్పారు. అక్రమ కేసులు బనాయించడం ఆపాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ శ్రేణులు నిరసన విరమించాయి.ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్‌ను రాజకీయంగా వేధించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులతో ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, తెలంగాణ ఉద్యమ నాయకులు, కార్యకర్తలు మరియు కేసీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి



**మధిర, ఫిబ్రవరి 01 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మీద కేవలం రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే సిట్ నోటీసులు ఇచ్చి విచారణ చేస్తున్నారని మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, రైతు బంధు సమితి మాజీ మండల కన్వీనర్ చావా వేణు అన్నారు.కేసీఆర్ కి సిట్ నోటీసులు ఇవ్వడం పట్ల ఆదివారం మధిర మండలం సిరిపురం గ్రామంలో ప్రదాన రహదారి పై బిఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న వేళ ప్రభుత్వ వైపల్యాలపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను దారి మళ్లించేందుకు కేసీఆర్‌కి సిట్ నోటీసులు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలు ఆడుతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయమని ప్రశ్నిస్తుంటే అవి అమలు చేయలేక బీ.ఆర్.ఎస్ పార్టీ పై ఆ పార్టీ నాయకులు పై ఎదురుదాడి చేస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నంబూరు శ్రీనివాసరావు,కటికల సత్యనారాయణ రెడ్డి, బొగ్గు ల వీరారెడ్డి, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఇష్ట శేషగిరి కనకపుడి నరసింహారావు కనకపుడి పుల్లారావు,రామాలరాజశేఖర్, షేక్ పరుక్ పాషా ధరావత్ వేణు పాల్గొన్నారు.

# హాలియా పట్టణంలో కేసీఆర్‌పై అక్రమ కేసులు: బీఆర్ఎస్ నిరసన

**తీవ్రంగా ఖండించిన నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్**

**హాలియా, (జనంసాక్షి):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై అక్రమ కేసుల విచారణల రాష్ట్రాన్ని సాధించిన మహోన్నత నాయకుడిని తీవ్ర మనో వేదనకు గురిచేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంకుశ పాలనకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపున నాగార్జు నసాగర్ మాజీ శాసనసభ్యుడు నోముల భగత్ కుమార్ ఆధ్వర్యంలో హాలియా పట్టణంలో ఆదివారం నిరసన సభ నిర్వహించారు.రాష్ట్ర బీఆర్ఎస్ నాయకుడు రిక్కల ఇంద్రసేనారెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కూరాకు వెంకటేశ్వర్లు హాలియపట్టణ అధ్యక్షుడు సతీష్‌రెడ్డి గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.



# త్రిపురారం పట్టణంలో కేసీఆర్‌పై అక్రమ కేసులు: బీఆర్ఎస్ నిరస



**హాలియా, (జనంసాక్షి):** తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్‌పై అక్రమ కేసు ల విచారణల రాష్ట్రాన్ని సాధించిన మహోన్నత నాయకుడిని తీవ్ర మనో వేదనకు గురిచేసినందుకు , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరం కుశ పాల నకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు నోముల భగత్ ఆదేశానుసారం త్రిపురాణం సర్పంచ్ బైరం లక్ష్మి కృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన సభ నిర్వహించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను తగలబెట్టారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాసరెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు జంగిల్ శ్రీని వాస్యాదవ్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండె బోయిన వెంకన్న యాదవ్ పెద్ద దేవులపల్లి సర్పంచ్ కోటేష్ యాదవ్ అనుముల శ్యాంసుందర్ రెడ్డి అను ముల సుధాకర్ రెడ్డి గోపు కోటిరెడ్డి మజ్జిగపు వెంకట్ రెడ్డి నగిరి వెంకన్న చింతకాయల యాదయ్య షేక్ దస్తగిరి నాగుల్ మీరా బాలు నా యక్ రవి నాయక్ గణేష్ రామకృష్ణ కుమార బొడ్డు సాయిలు సైదులు సీఎం రేవంత్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న త్రిపురారంటి ఆర్ఎస్ కార్యకర్తలు.

# పరిశుభ్రత మీద అవగాహన కల్పిస్తున్న సామాజిక కార్యకర్త దామెర్ల అంజి



**మేళ్లచెరువు (జనంసాక్షి):** మేళ్లచెరువు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మెయిన్ రోడ్ నందు గోడ దగ్గరగా పరిసర ప్రాంత ప్రజలు చెత్త వేయడాన్ని గమనించిన ప్రకృతి ప్రేమికుడు, సామాజిక కార్యకర్త దామెర్ల అంజి అక్కడి ప్రజలకు పరిశుభ్రత మీద అవగాహన కల్పించడం జరిగింది. వారికి డస్ట్ బిన్ లను ఉచితంగా పంపిణీ చేసి చెత్తను అలా గోడవైపు వేయవద్దని నేనిచ్చిన డస్ట్ బిన్లలో వేసి చెత్త బండి వచ్చినప్పుడు ఇవ్వగలరని తెలియజేయడం జరిగింది. మరియు ఈ విధంగా చెత్తను రోడ్డుమీద వేయటం వలన దోమలకు నిలయమై విష జ్వరాలు అనేక రకమైన వ్యాధులు వస్తాయని తెలియజేయడం జరిగింది. మన చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనము ఆరోగ్యం గా ఉంటామని ప్రజలకు తెలియజేయడం జరిగింది. అక్కడి ప్రజలు దామెర్ల అంజి డస్ట్ బిన్‌లను ఉచితంగా ఇచ్చినట్లుగానే గ్రామపంచాయతీ వారు మన గ్రామం మొత్తం డస్ట్ బిన్ లను ఉచితంగా ఇచ్చినట్లయితే చెత్తను ఎవరు బయటవేయరని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ బిసివై పీఏసీ సభ్యుడిగా తీగల అశోక్ కుమార్



**చండూరు ఫిబ్రవరి 1 (జనంసాక్షి):** భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) తెలంగాణ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ (పీఏసీ) సభ్యుడిగా నల్గొండ జిల్లా బంగారిగడ్డ గ్రామానికి చెందిన తీగల అశోక్ కుమార్‌ను నియమించారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో ఆయనకున్న సంబంధాలు, పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని గుర్తించిన బిసివై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఈ పదవిని కేటాయించారు. ఈ నియామకం పట్ల తీగల అశోక్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. పీఏసీ సభ్యుడిగా తనను నియమించినం దుకు పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్రయాదవ్ కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. పార్టీ విధానాలను ప్రజలకు వివరిస్తూ, వారిని చైతన్యవంతులను చేస్తానని ఆయన తెలిపారు.

# అభ్యర్థి ఎవరైనా గెలుపుకై కృషి చేయాలి



**కోదాడ, ఫిబ్రవరి 1 (జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి అభ్యర్థి ఎవరైనా గెలుపుకై పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమన్వయకర్తలు చింత కుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ముత్తవరపు పాండురంగారావులు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని 14వ వార్డు రామినేని శ్రీనివాసరావు నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అభ్యర్థి ఎవరన్నది ముఖ్యం కాదని, పార్టీ గెలుపు కోసమే ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు అండగా ఉంటారని, భవిష్యత్తులో తప్పక న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వార్డు ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావే శంలో రామినేని శ్రీనివాసరావు,కందుల కోటేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, భద్రారెడ్డి, ఈదుల కృష్ణయ్య, పట్టాభి రెడ్డి ముత్తవరపు రామారావు, మేకల వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం





**తిరుమలగిరి ఫిబ్రవరి 01 (జనంసాక్షి):** విద్యు త్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైన ఘటన మండలంలోని చింతలపాలెం గ్రామంలో జరిగింది. గ్రామంలోని చింతల నాగ రాజు ఇంట్లో శనివారం అర్ధరాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగగా , గృహంలోని గృహోపకరణాలు ,బట్టలు ఇతర సామాగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయని, దీనితో పాటు 20వేల రూపాయల నగదు కూడా కాలిపోయిందని బాధితుడు చింతల నాగ రాజు తెలిపాడు. ఇంట్లో ఉన్న లక్ష రూపాయల విలువ చేసే సామాగ్రి పూర్తిగా అగ్నికి ఆహుతి అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు ఇంటి కరెంటు మీటరు మం జూర అయి మూడు నెలలు అవుతున్నప్పటికీ ,విద్యుత్ అధికారులు ఇప్పటివరకు దానికి కనెక్షన్ ఇవ్వకపోవడం కూడా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కు ఒక కారణమని ఆరోపించారు. ప్రభుత్వం నుండి తనకు ఆర్థిక సహాయం అందేలా చూడాలని అధికారులను, నాయకులను కోరారు.

# దమ్మపేటలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

**మండల అధ్యక్షులు దొడ్డ రమేష్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన**

**దమ్మపేట (జనంసాక్షి):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పైఫోన్ ట్యాపింగ్ అక్రమ కేసులో సిట్ విచారణను వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ శ్రేణులు నల్ల బ్యాడ్జిలు ధరించి భారీగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కేసీఆర్ పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజకీయ కక్షతో సాగిస్తున్న కుతంత్రాలను నిరసిస్తూ దమ్మపేట నుంచి మందలపల్లి వరకు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు ధరించి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వర రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు. తెలంగాణ కోసం పోరాడిన నాయకుడిపై అక్రమంగా కేసులు బనాయించి,హామీలను తుంగలో తొక్కి ప్రయత్నంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని, రేవంత్ రెడ్డి ఇష్టా రీతిన వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు హామీల గురించి అడుగుతున్న నేపథ్యంలో వారందరిని డైవర్ట్ చేయడం కోసమే కెసిఆర్,కెటిఆర్,హరీష్ రావులను బద్నాం చేస్తున్నారని,కక్ష పూరిత రాజకీయాలు మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలని,కెసిఆర్ జోలికి వస్తే చూస్తూ ఊరుకోమని కాంగ్రెస్ ప్రభుత్వన్ని హెచ్చరించారు. ఈర్యాలీలో వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు,మాజీ సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వ రావు,నియోజకవర్గ నాయకులు సోయ్యం విరభద్రం,మండల ఉపాధ్యక్షుడు గాజుబోయిన యేసు బాబు,యువజన విభాగ నియో



జకవర్గ అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాస రావు ,నాయకపోడు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రావుల శ్రీనివాసరావు,సర్పంచ్లు,ఊప సర్పంచ్లు,ఎస్ సి సెల్ నాయకులు మద్దెల పుల్లారావు,కార్మిక సంఘం నాయకులు గాజు బోయిన శ్రీనివాసరావు,వార్డు సభ్యులు ఉయ్యాల లక్ష్మీనారాయణ,దారా రాము, ,వల్లెపు నాగేశ్వ రావు,మడిపల్లి పోలయ్య, పాల్గొన్నారు.

# తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెబుతారు



**చండూరు ఫిబ్రవరి 01 (జనంసాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్నం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు. చండూరు మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. బిఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై రేవంత్ రెడ్డి సర్కార్ చేస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్యలపై చండూరు మండలం బిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ టాపింగ్ కేసు పై ఆదివారం కేసీఆర్ సీట్ విచారించి నేపథ్యంలో మండల వ్యాప్తంగా నిరసనలు ధర్నాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్నం చేసి ఆందోళన తెలిపారు. రోడ్లపై నిరసన వ్యక్తం చేస్తూ... కాంగ్రెస్ ప్రభుత్వంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయడం చేతకాక తెలంగాణ ప్రజలను మభ్య పెట్టడానికి రోజుకు ఒక నాటకం ఆడుతున్నారని ఇదేవిధంగా కాంగ్రెస్ సర్కార్ రేవంత్ రెడ్డి కక్షపూరిత చర్యలకు పాల్పడితే రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలు వీరికి బుద్ధి చెప్పడం ఖాయమని పలువురు అభిప్రాయపడ్డారు. చండూరు మండలంలోని వివిధ గ్రామాలలో టిఆర్ఎస్ సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**చండూరు (జనంసాక్షి):** తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చండూరు పట్టణ కేంద్రంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం చండూరు మండల కమిటీ అధ్యక్షులు తాండారి యాదయ్య గౌడ్, కార్యదర్శి మోగుడాల వెంకటేశం గీత కార్మికులతో కలిసి క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ... ప్రభుత్వంపై పలు డిమాండ్లు చేశారు. గత రెండు సంవత్సరాలుగా ఈత వృత్తిలో ప్రమాదవశాత్తు మరణించిన వారికి ప్రభుత్వం నుండి అందాల్సిన ఎక్స్‌గ్రేషియా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న ఈ మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.'కాటమయ్య రక్షణ కవచం' పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తూ.. కార్మికులందరికీ రక్షణ పరికరాలను పంపిణీ చేయాలని కోరారు.గీత వృత్తికి రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని పత్రికా ముఖంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీసీఎస్ అధ్యక్షులు నకిరేకంటి బిక్షమయ్య, బొమ్మగాని అనంత రాములు, నల్ల సత్యనారాయణ, మోగుడాల శీను, నల్ల వెంకయ్య, కర్నాటి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# కర్ల రాజేష్ మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి

**సూర్యాపేట (జనంసాక్షి):** కోదాడ పట్టణానికి చెందిన కర్ల రాజేష్ మృతికి కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజ్ మాదిగ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.మహాజననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం గత 65 రోజులుగా రాజేష్ మృతికి కారకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పోరాడుతున్నామని తెలిపారు.కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు తమ పోరాటం ఆగదని అన్నారు.ఈ నెల 5న సూర్యాపేట కొత్త బస్టాండ్ వద్ద గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి వాణిజ్య భవన్ వరకు సాగే దళితుల ఆత్మగౌరవ మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.వేలాదిగా ప్రజలు తరలి వచ్చి దళితుల ఆత్మగౌరవ మహాప్రదర్శనను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ ఎంఎస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగ, సూర్యాపేట జిల్లా ఇంచార్జి బచ్చలకూర వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎస్పీ



సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యతాకుల రాజన్న మాదిగ, సీనియర్ నాయకులు చిన శ్రీరాము లు మాదిగ, సీనియర్ నాయకులు ఎర్ర వీరస్వామి మాదిగ,మాదిగ విద్యార్థి సమైక్య జాతీయ కార్యదర్శి డాక్టర్ పల్లెర్ల సుధాకర్ మాదిగ, మాదిగ విద్యార్థి సమైక్య రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కొమ్ము శేఖర్ మాదిగ,సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు ప్రత్తిపాటి కోటి మాదిగ, ఎంఈఎఫ్ నాయకు లు కోడి వెంకటయ్య, మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు విజయకుమార్ మాదిగ, మేడి కృష్ణ మాదిగ, గుద్దేటి సురేష్ మాదిగ పాల్గొన్నారు.

# ఈ నెల 13 వరకు ప్రజావాణి కార్యక్రమం రద్దు

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఈ నెల 13వ తేదీ వరకు ప్రజావాణి కార్యక్ర మాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు.అందువలన ప్రజ లు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించేందుకు నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావద్దని విజ్ఞప్తి చేశారు.ఎన్నికల కోడ్ ముగి సిన తర్వాత ప్రజావాణి కార్యక్ర మాన్ని యధా విధిగా నిర్వహించడం జరుగుతుం దని స్పష్టం చేశారు.

# అంగరంగ వైభవంగా శ్రీ మహమ్మాయి దేవి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం



**భూదాన్ పోచంపల్లి, (జనంసాక్షి):** పట్టణ కేంద్రంలోని శ్రీ మహమ్మాయి దేవి పరమే శ్వరుల ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగుతు న్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ మహమ్మాయి దేవి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వ హించారు. ఉదయం నుంచే ఆలయం భక్తు లతో కిటకిటలాడింది. పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కళ్యాణ మహోత్స వానికి ముందు ప్రత్యేక పూజలు, రుద్రాభి. షేకం నిర్వహించగా, వేదమంత్రోచ్ఛారణల మధ్య జరిగిన పూజలు భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపాయి. ఈ కళ్యాణ మహోత్స వాన్ని పురోహితులు చౌదర్‌మెట్టు మల్లేశాచార్యులు, చౌదర్‌మెట్టు శ్రీనివాసాచార్యులు శాస్త్రో క్తంగా నిర్వహించారు. సంప్రదాయ పద్ధతిలో జరిగిన కళ్యాణాన్ని తిలకించి భక్తులు పరవశించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ చేపూరు రామ్మోహనచారి, కోశాధికారి నందిగామ కిష్టయ్యచారి, ఉత్సవ కమిటీ సభ్యులు నందిగామ కృష్ణమాచారి, నందిగామ రాఘవేంద్ర చారి, కిష్టోజు ప్రభాకర్ చారి, దేవరకొండ ఆనంద్ చారి, ఎర్రోజు స్వామి చారి, నందిగామ రామకృష్ణ చారి, నందిగామ రవి చారి, ఎర్రోజు మహేష్ చారి, నందిగామ శ్రీశైలం చారి, ఎర్రోజు బాల చారి, నందిగామ విఘ్నేశ్వర చారి, ఎర్రోజు బాలయ్య చారి, ఎర్రోజు రమేష్ చారి, గుంటూరు మహేష్ చారి, నందిగామ కరుణాకర్ చారి, ఎర్రోజు ప్రదీప్ చారి, గుండోజు సత్తయ్య చారి, నందిగామ అరుణ్ చారి, గౌరవ సభ్యులు పాల్గొన్నారు.

# మరో గ్రంథాలయ ఉద్యమం బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల్లోనూ గ్రంథాలయాలను బలోపేతం చేయాలని, పుస్తక పఠనం పై విద్యార్థులతో పాటు ప్రజలను చైతన్యవంతం చేయాలని మరో గ్రంథాలయ ఉద్యమానికి శ్రీకారం చుట్టినట్లు మరో గ్రంథాలయ ఉద్యమ కమిటీ సభ్యులు తెలిపారు.సూర్యాపేటలో మనం వికాస వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్ ఆధ్వర్యంలో మరో గ్రంథాలయం ఉద్యమం బస్సు యాత్ర పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యాత్ర హైదరాబాదు నుండి అమరావతి వరకు కొనసాగుతుందని అన్నారు.నేడు సూర్యాపేటలోని ఎస్వీ డిగ్రీ కళాశాలకు చేరుకుంటుందని, ఈ బస్సు యాత్రకు సూర్యాపేట పుస్తక ప్రియులు, విద్యావంతులు, రచయితలు, కవులు, జర్నలిస్టులు, ఉపాధ్యాయులు, సాహిత్య సాంస్కృతిక ప్రజాసంఘాలు, విద్యార్థులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని మరో గ్రంథాలయ ఉద్యమానికి మద్దతు తెలియజేయాలని కోరారు.కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ పాఠశాలల్లో, కాలేజీల్లో, పార్కుల్లో, గ్రంథాలయాల్లో పుస్తకపఠన ఆవశ్యకతను పుస్తక పరిచయాలను మహనీయుల చరిత్రను పరిచయం చేస్తూ విద్యార్థుల్లో స్ఫూర్తినింపడానికి ఈ మరో గ్రంథాల య ఉద్యమం చేపట్టినట్లు తెలిపారు.మరో గ్రంథాలయ ఉద్యమ కమిటీ సూర్యాపేట బాధ్యులు పిల్లలమర్రి పినవీరభద్ర కళాపీఠం వ్యవస్థాపకులు శీల అవిలేను, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పబ్బతి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి రేపాక లింగయ్య, సామాజిక అధ్యయన వేదిక సభ్యులు సుభాని, అమర్ కవి మిత్రులు జీవి, ఏబెల్ శశి, డా.మెంతబోయిన సైదులు, ఉపాధ్యాయులు కృష్ణయ్య, వెంకట నారాయణ, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



**నూతనకల్ ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని సూర్యాపేట దంతాలపల్లి మెయిన్ రోడ్డుపై బిఆర్ఎస్ నాయకులు కెసిఆర్ కు సీట్ నోటీస్ ఇచ్చి హాజరు కావాలన్న అందుకు ఆదివారం ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేస్తూ సీఎం దిష్టిబొమ్మ దహనానికి యత్నించడం జరిగింది బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మున్నా మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ మా పార్టీ అధినేత కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రాష్ట్రం సాధించేంత వరకు అవిశ్రాంత పోరాటంతో నిరాహార దీక్షతో రాష్ట్రాన్ని సాధించి రాష్ట్రానికి రెండు పర్యాయాలు ముఖ్యమంత్రి కావడం జరిగింది.



**భువనగిరి రూరల్, ఫిబ్రవరి 1(జనంసాక్షి):** భువనగిరి మండలంలోని తాజ్ పూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మీద పార్టీ నాయకుల మీద అన్యాయంగా అక్రమంగా కేసులు పెడుతూ విచారణ పేరుతో ఇబ్బందులకు గురిచేస్తునా సందర్భంగా ఆదివారం రోజున సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది.

## చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు తగవు



**కోదాడ, ఫిబ్రవరి 1(జనంసాక్షి):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుపై అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను కోదాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం కోదాడలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ అనుభవం లేని వ్యక్తులు స్థాయి మరచి మాట్లాడటం సంస్కారం కాదన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తిపై అసభ్య పదజాలంతో దూషించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ప్రజాక్షేత్రంలో పట్టు కోల్పోయిన వారే ఇలాంటి విమర్శలకు దిగుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకపోతే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు ఓరుగంటి ప్రభాకర్, ముత్తినేని సైదేశ్వరరావు, భయ్యా నారాయణ, కొల్లు నరసయ్య, సాతులూరి గురవయ్య, జనపనేని కృష్ణ, కోల్లు వెంకటేశ్వరరావు, గుండు నాగేశ్వరరావు, వనపర్తి నాగేశ్వరరావు, మైకు నాగులు, చల్లా గురవయ్య, డాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు..

## భువనగిరి పట్టణ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో పైళ్ల శేఖర్ రెడ్డి



**భువనగిరి, ఫిబ్రవరి 1(జనంసాక్షి):** భువనగిరి పట్టణ మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా ఈరోజు 28వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గుమ్ముల సరిత మల్లేష్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి వార్డు సమావేశంలో పాల్గొని వార్డు ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో 28వ వార్డ్ ఇన్చార్జ్ డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ వెల్దుర్తి రఘు, వార్డు అధ్యక్షుడు నర్సిరెడ్డి, హీరేకర్ అమర్నాథ్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



**సూర్యాపేట(జనంసాక్షి):** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు.ఆదివారం తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బైటాయించి నిరసన తెలిపారు.



**కనగల్లు, ఫిబ్రవరి 1 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ యోధుడు, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై కక్షపూరిత ధోరణితో సిట్ అధికారులను పురమాయించి విచారణ చేయిస్తున్న సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు మండలంలోని గ్రామ గ్రామాన నిలువెత్తు నిరసన వ్యక్తం చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బొమ్మను దగ్ధం చేశారు.



**నాంపల్లి, ఫిబ్రవరి 01 (జనంసాక్షి):** తెలంగాణ సాధించిన నాయకుడు, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కి ఫోన్ ట్యాపింగ్ విషయంలో అక్రమపద్ధతిలో నోటీసులు ఇవ్వడానీ నిరసిస్తూ నాంపల్లి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో బిఅర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జిలు ధరించి,ప్రభుత్వ దిష్టి బొమ్మని దగ్దం చేశారు.

## కాంగ్రెస్‌కు షాక్ బీఆర్ఎస్‌లో చేరిక




**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 1 (జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సన్న నరసింహ యాదవ్‌తో పాటు మరో 30 మంది నాయకులు చెన్నకేశవ దేవస్థానం మాజీ చైర్మన్ నక్కల రాజిరెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొంగరి కృష్ణ, మాజీ సర్పంచ్ దారెడ్డి మల్లారెడ్డి, మునుకుంట్ల భాను చంద్రం, సిద్ధగోని రాజమౌళి, కొండమడుగు రోషన్, గోదాస్ పాండు, బండారు బుచ్చిరెడ్డి, జక్కల ఐలయ్య, ముద్దం బాలరాజు, దొరగాండ్ల బాలకృష్ణ, సిద్ధగోని పాండు, బండారు జంగా రెడ్డి, నక్కల బాల్ రెడ్డి, సిద్ధగోలు ధనంజయ, బండారు కొండల్ రెడ్డి, సన్న రాములు, సన్న వెంకటయ్య, శ్రీరాం మధు, పాండు లింగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగ సాయిబాబా వార్షికోత్సవం



**అన్నపురెడ్డిపల్లి ఫిబ్రవరి 1 (జనంసాక్షి):** అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని రాజపురం గ్రామంలో శ్రీ సద్గురు సాయి తత్వ జ్ఞాన మందిరం ఏర్పాటు చేసి 15 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వార్షికోత్సవాన్ని మందిరం ధర్మ కర్త పైడమర్ల నర్సారెడ్డి ఆధ్వర్యంలో ఎంతో ఘనంగ నిర్వహించారు.వార్షికోత్సవం సందర్భంగా సాయిబాబా నూతన చిత్రపటాన్ని మందిరంలో ఏర్పాటు చేశారు. అనతరం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి సుమారు 600 మందికి అన్నదానం చేశారు.ప్రత్యేక పూజలు నిర్వహించి సాయిబాబాను పల్లకిలో ఊరేగింపుగా అన్ని విధుల్లోకి మహిళలు కోలాటాలు,సాంప్రదాయ నృత్యాలతో ఊరేగించారు.గ్రామంలోకి సాయి పల్లికి మొదటి సారిగా రావడంతో గ్రామ ప్రజలు వారు భక్తుని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో పైడమర్ల వెంకట కృష్ణారెడ్డి, విజయలక్ష్మి, కంచు వెంకటేశ్వరావు,గడ్డం వెంకటరెడ్డి,ప్రసాద్ రెడ్డి,సుహాసిని ,మాధవి,శ్రీదేవి, రామిరెడ్డి,జ్యోతి,సురేష్ రెడ్డి,శిరీష, పుచ్చకాయలు నాగేశ్వరమ్మ,సుధాకర్ రెడ్డి, కృష్ణకుమారి, మాధవరెడ్డి,కమల, నాగమణి,ఉదయ్ కిరణ్,బొబ్బిలి పాల్గొన్నారు.

## మాఘమాస వేడుకల్లో భాగంగా శాస్త్రోక్తంగా శివ పార్వతుల వివాహం



**గుర్రంపోడు, (జనంసాక్షి):** నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం చామలేడు గ్రామంలోని శ్రీశ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో మాఘమాసాన్ని పురస్కరించుకుని ఆదివారం శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. లోకకళ్యాణార్థం నిర్వహించిన ఈ వేడుకలో భాగంగా సత్యనారాయణ స్వామి వ్రతాన్ని కూడా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.హైదరాబాద్‌కు చెందిన పెండ్యాల రాంబాబు – తనూజ దంపతులు ఈ కార్యక్రమానికి కర్తలుగా వ్యవహరించారు. ఆగమ శాస్త్ర పండితులు అన్నేపర్తి శివాజీ శర్మ, సాయి శర్మల ఆధ్వర్యంలో, ఆలయ అర్చకులు కొపోజు నాగరాజు వేద మంత్రోచ్ఛారణల మధ్య కళ్యాణ ఘట్టాన్ని శాస్త్రోక్తంగా పూర్తి చేశారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఏలూరు జ్యోతి, ఏలూరి దీపక్–ఉష కుటుంబ సభ్యులు, శివ స్వాములు మరియు చామలేడు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## మేధాశక్తికి చెస్ దోహదపడుతుంది

**సూర్యాపేట (జనంసాక్షి) :** విద్యార్థుల మేధాశక్తికి చెస్ పోటీలు ఎంతగానో దోహద పడుతాయని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గండూరి కృపాకర్, ఎల్.సతీష్ కుమార్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ 10,14,18 విభాగాలలో బాలబాలికలకు చెస్ టోర్నమెంట్‌ను ప్రారంభించి మాట్లాడారు.విద్యార్థులు చదువుతో పాటు వివిధ క్రీడల్లో రాణించాలని సూచించారు.అనంతరం గెలుపొందిన వారికి నగదు బహుమతితో పాటు షీల్డ్ లు అందించారు.ఈ కార్యక్రమంలో సాయి కుమార్, లింగారెడ్డి, వెంకటమురళీ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో నిరసన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దర్గం గ్రామ శాఖ అధ్యక్షులు చుక్క పద్మయ్య



**భువనగిరి, ఫిబ్రవరి 1(జనంసాక్షి):**
రాష్ట్ర ప్రభుత్వం కుట్రలో భాగంగా ఈరోజు ఫోన్ ట్యాపింగ్ పేరిటతెలంగాణ జాతిపిత,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు ని సిట్ విచారణ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేర కు పైళ్ల శేఖర్ రెడ్డి మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఇంచార్జ్ ఆదేశానుసారం మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు జక్క రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నాగిరెడ్డిపల్లి గ్రామంలో నిరసన మరియు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ క్యాసాని శేఖర్ యాదవ్,వార్డ్ సభ్యులు చింతల దేవేందర్ గౌడ్,ఎలిమినేటి సురేష్ రెడ్డి, జిట్టా మౌనిక ప్రశాంత్ రెడ్డి, గ్రామశాఖ ఉపాధ్యక్షులు కందుకూరి నాగరాజు,సీనియర్ నాయకులు బోడపట్ల కృష్ణా రెడ్డి షేక్ షేర్ ఖాన్,షేక్ దస్తరిరి,పిన్నింటి మధుమేహన్ రెడ్డి,జిట్టా శ్రీకాంత్ రెడ్డి,చుక్క శ్రావణ్,ఎలిమినేటి సుఖేందర్ రెడ్డి,వనగంటి భాస్కర్ యాదవ్,షేక్ సయ్యద్,షేక్ సైదులు,ఎడ్ల అనిల్,మందడి రాజు రెడ్డి,చుక్క పరమేష్, బి.ఆర్.ఎస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

## కెసిఆర్ కు సిట్ నోటీసులపై
# టిఆర్ఎస్ శ్రేణుల నిరసన

**తుంగతుర్తి, ఫిబ్రవరి 1,(జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు సీట్ పేరుతో అక్రమ నోటీసులు ఇచ్చి విచారించడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆదివారం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆదేశాలతో మండల కమిటీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ గ్రామాల్లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... ఎన్నికల సమయంలోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టడం గుర్తుకు వస్తుందా? అని ప్రశ్నించారు. రాజకీయంగా ఎదుర్కోలేకనే ఫోన్ టాపింగ్ కేసు పేరుతో సీట్ ద్వారా మాజీ సీఎం కేసీఆర్ కు కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులీచ్చిందని మండిపడ్డారు. కాంగ్రెస్పై వస్తున్న వ్యతిరేకత నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ? ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజాసమస్యలను గాలికొదిలి ప్రతిపక్షాలను అణిచివేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల పక్షాన పోరాటం ఆగదని, ప్రభుత్వం తీరును మార్చుకునే వరకు ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమాల్లో బిఆర్ఎస్ మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిరసన కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు కుంచాల శ్రీనివాసరెడ్డి, చింతకుంట్ల మనోజ్, తప్పట్ల ఎల్లయ్య, మాతంగి వెంకటమ్మ కరుణాకర్, మేడుదుల రమేష్,జిల్లా నాయకులు గుండగానీ రాములు గౌడ్,దొంగరి శ్రీను, మల్యాల రాములు, గౌడ్ చర్ల సత్యనారాయణ, మహిళా మండల కమిటీ అధ్యక్షురాలు తునికి లక్ష్మమ్మ, మల్లెపాక రాములు, గుడిపాటి వీరయ్య, గడ్డం సోమేశ్, కడారి దాసు, మట్టిపల్లి వెంకట్, గునిగంటి యాదగిరి, గోపగాని రమేష్,శ్రీను, తడకమళ్ళ రవి,మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కేసీఆర్‌పై అక్రమ విచారణలు
# కాంగ్రెస్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ నిరసన..

**హాలియా, ఫిబ్రవరి 1 జనం సాక్షి:**
తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేందుకు నాయకత్వం వహించిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై అక్రమ కేసులు, విచారణల పేరుతో మానసిక వేదనకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హాలియా పట్టణంలో ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. బిఆర్ఎస్ వర్కింగ్ అధ్యక్షుడు కేటీఆర్ పిలుపుమేరకు నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యుడు నోముల భగత్ కుమార్ నాయకత్వంలో జరిగిన ఈ నిరసనలో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కించపరిచే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన కేసీఆర్‌ను సిట్ విచారణల పేరుతో రాజకీయ కక్షతో వేధించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించిన వ్యక్తిపై ఇలా వ్యవహరించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల మనో భావాలను దెబ్బతీస్తోందని, రాష్ట్ర ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని నాయకులు తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ శ్రేణులు పోరాటాన్ని మరింత




ఉధృతం చేస్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్ నాయకుడు రిక్కల ఇంద్రసేన రెడ్డి, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజకీయ కక్షతోనే బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పై తప్పుడు కేసులు

చిలుకూరు, ఫిబ్రవరి 01 (జనంసాక్షి):
ఆదివారం తెలంగాణ జాతిపిత, కోట్లాదిమంది ప్రజల ఆరాధ్యుడు కేసీఆర్ పై రాజకీయ కక్షతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగిస్తున్న కుతంత్రాలకు నిరసనగా మండల కేంద్రములోని బస్ స్టాండ్ సెంటర్లో మండల పార్టీ అధ్యక్షులు అక్కినేపల్లి జానకిరామాచారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, నల్లజెండాలతో నిరసన తెలిపి, రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో ప్రతిపక్షాన్ని భయపెట్టే ప్రయత్నాలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు అవమానం అని అభిప్రాయపడ్డారు. కేసీఆర్ పై సిట్ అధికారుల దర్యాప్తు ప్రభుత్వ దివాలకోరు తనానికి నిదర్శనం అని రేవంత్ రెడ్డి ప్రజల సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు ఈ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అన్నారు. ప్రజల తరఫున గట్టిగా మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ లను ఎదుర్కోలేక ఇప్పుడు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పై అక్రమ కేసులతో దాడి చేయడం ఈ ప్రభుత్వ భయానికి నిదర్శనం అని, చట్టం, న్యాయవ్యవస్థలపై మాకు పూర్తి గౌరవం ఉందన్నారు. మంత్రులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ నీతిమాలిన పనులకు పాల్పడుతున్నారు. ఇది స్కీముల ప్రభుత్వం కాదు, స్కాముల ప్రభుత్వం అని ప్రజలు ఎప్పుడో గమనించారు అని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గట్టి బుద్ధి చెబుతారు అని ఆయన అన్నారు. కేసీఆర్ పై సిట్ అధికారులు అత్యుత్సాహం చూపిస్తున్నారని అన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మా నాయకులపై ఈ ప్రభుత్వం లేనిపోనీ కేసులు పెట్టి డైవర్ట్ చేయడానికి ప్రయత్నిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ



కొండా అన్నపూర్ణ, మాజీ జడ్పీటీసీ భట్టు శివాజీ నాయక్, జడ్పీ కో ఆప్షన్ షేక్ జానిమియా, పిఏసియస్ మాజీ చైర్మన్ అల్సకాని జనార్దన్, తాళ్లూరి శ్రీనివాస్, ఉపసర్పంచ్ బెల్లంకొండ నాగయ్య, షేక్ పాషా, వాసు, రవీందర్, నందలాల్, శంకర్, నాగేంద్ర, హరిబాబు, పిచ్చయ్య, మాదారపు శ్రీనివాస్, షాకీర్, అల్లి వీరబాబు, లింగయ్య, ముత్తయ్య, సైదమ్మ, మోహనరావు, నర్సయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర ఉత్సవాలు ప్రారంభం
## ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు

**పెన్ పహాడ్, మండలం 01 (జనంసాక్షి ) ;**
మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో ఆదివారం శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ముందుగా గ్రామ బొడ్రాయి వద్ద గ్రామ సర్పంచ్ వరి కళ్ళు పద్మ శ్రీనివాస్ , దేవాలయ కమిటీ చైర్మన్ రణబోతు శ్రీనివాస్ రెడ్డి , వైస్ చైర్మన్ కీర్తి ఎలమంచయ్య,లు కొబ్బరికాయలు కొట్టి శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతరను ప్రారంభించారు. అనంతరం గ్రామానికి చెందిన పోలోజు పాండయ్య చారి ఇంటి లో శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వాముల ఉత్సవ విగ్రహాలకు అలంకర చేసిన అనంతరం గ్రామంలో మేళ తాళాలతో, కోలాట బృందాలు,డి జె చప్పులతో గ్రామంలో అమ్మవారిని ఊరేగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం కోలాటాలతో ప్రభ బండ్ల ఊరేగింపు,తంగెళ్ల గూడెంలో అమ్మవారు ఊరేగింపు, మంగళవారం రోజున,రాష్ట్రస్థాయి కోలాట పోటీలు,అన్నదాన కార్యక్రమం, చెట్లముకుందపురం గ్రామంలో



అమ్మవారు ఊరేగింపు, రాత్రి సమయంలో డాన్స్ బేబీ డాన్స్,బుధవారం రోజున రాష్ట్రస్థాయి కబడ్డీ,ట్రాక్టర్ రివర్స్,పోటీలు,చిన్న సీతారాం తండా లో అమ్మవారు ఊరేగింపు, రాత్రి సమయంలో డాన్స్ బేబీ డాన్స్ ప్రోగ్రాం. గురువారం... రామన్నగూడెంలో అమ్మవారు ఊరేగింపు, శుక్రవారం కబడ్డీ ఫైనల్స్,నరసరావుపేట వారిచే డాన్స్ బేబీ డాన్స్,శనివారం శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వాముల కళ్యాణ మహోత్సవం, ( చంద్రపట్నం ) నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దేవరం ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గుర్రం అమృత రెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు దొంతగాని రాంబాబు, వెన్న అంజిరెడ్డి, సైదిరెడ్డి, అన్నెంలక్ష్మణ్ ,వెంకటరాజు. గొట్టిపర్తి గోపయ్య గ్రామపంచాయతీ వార్డు సభ్యులు.. ప్రవీణ్, అనిత రాంబాబు ,మహేశ్వరి గోపయ్య ,పిచ్చయ్య, రామకృష్ణ ,వెంకన్న , శ్రీలత, సక్కుబాయి, లక్ష్మి పాల్గొన్నారు.